

## కెపిహెచ్‌బిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఆర్టీసీ కార్మికుల పాలాభిషేకం

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 28 (జనం వార్త) :** రాష్ట్రంలో నిరుపేదల ఆకాంక్షను నెరవేర్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల 32 ప్రధాన డిమాండ్లను అంగీకరించి ఆమోదించినందుకు కృతజ్ఞతగా మంగళవారం కేపీహెచ్ బి కాలనీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరై, ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమ్మె సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను కేవలం రెండు రోజుల్లోనే పరిష్కరించి వారి డిమాండ్లకు అంగీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల వెటకార ధోరణితో వ్యవహరించిందన్నారు. శంకర్ గౌడ్ తొందరపాటు నిర్ణయంతో ఆత్మహత్యకి పాల్పడడం బాధాకరమన్నారు. అతని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగురాలికి అమర్చిన కృత్రిమ చేయి

### ఆశ జీవితంలో వెలుగు నింపిన భారత్ వికాస్ పరిషత్

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 28 (జనం వార్త) :** కుత్బుల్లాపూర్‌కు చెందిన ఆశ అనే మైనారిటీ యువతి కి పుట్టుకతోనే కుడి చెయ్యి చిన్నగా ఉండటంతో రోజువారీ పనులు చేసుకోవడంలో చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి మెరుగు శివకృష్ణ బాధితురాలి పరిస్థితిని భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్ సభ్యులకు వివరించారు.సానుకూలంగా స్పందించిన కమిటీ సభ్యులు శివకృష్ణ చొరవతో ఆశకు కృత్రిమ కుడి చేయి ( ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్) అందించేలా చర్యలు తీసుకున్నారు. ఆశకు కృత్రిమ కుడి చేయి అందించడంలో శివకృష్ణ కీలక పాత్ర పోషించారు. దీంతో ఆశ తన రోజువారీ పనులు సులభంగా చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో ఇంకా ఇలాంటి అవసరంలో ఉన్నవారు చాలామంది ఉన్నారని, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగ మహిళలకు విద్య, ఉపాధి, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా దాతలు ముందుకు వస్తే అశ పెళ్లికి ఆర్థిక సాయం చేయవలసిందిగావికలాంగుల అందరి తరపున మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలోభారత్ వికాస్ కేంద్రం ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్టు నాగరాజు, జినుక రఘు సంధ్య , టెక్నీషియన్ రఘు, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భాజపా కమిటీల సమావేశం

**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 28:** భారతీయ జనతా పార్టీ కార్యాలయం నాంపల్లిలో సోమవారం సాయంత్రం నుండి రాత్రి వివిధ సెల్స్ కమిటీల సమావేశం భారతీయ జనతా పార్టీ చీఫ్ ఎం రామచంద్రరావు నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రామచంద్రరావు మార్గదర్శనం చేశారు చంద్రశేఖర్ గౌతమ్ వీరేందర్ కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ నుండి కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈనెల 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు.



## రాజేందర్రావుకు ఫుల్ పవర్స్ ఇవ్వాలి

### కాంగ్రెస్ నేతల డిమాండ్

**కరీంనగర్, ఏప్రిల్ 28:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావుకు అధిష్టానం పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిం చాలని పార్టీ నేతలు గట్టిగా డిమాండ్ చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డికి కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ అభ్యర్థులు, సర్పంచులు, పలువురు కీలక నేతలు కలిసి వినతి పత్రం సమర్పించారు. మంగళవారం డిసిసి కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి రాజేందర్రావుకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని కోరారు. ఇతర నేతల జోక్యం లేకుండా పూర్తి బాధ్యతలు అప్పగిస్తే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలు అవుతాయని తెలిపారు. అలాగే అన్ని వర్గాల నేతలను సమన్వయం చేసుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని పటిష్టం చేయగల నాయకత్వం రాజేందర్రావుదేనని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని చంద్రశేఖర్ రెడ్డిని కోరారు. దీనిపై స్పందించిన చంద్రశేఖర్ రెడ్డి, వినతిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు, కాంటెస్టెంట్ అభ్యర్థులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు భారీగా పాల్గొన్నారు.

# 10 సంవత్సరాలలో కూకట్‌పల్లి అభివృద్ధి శూన్యం

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్
- కృష్ణారావు కూకట్ పల్లి కి చేసింది ఏమీ లేదు.
- చిరు వ్యాపారులపై కృష్ణారావు కపట ప్రేమ
- ఐడియల్ చెరువు వద్ద 40 మంది చిరు వ్యాపారాలను మీ హాయంలో ఎందుకు తొలగించావు.
- ప్రభుత్వ మార్కెట్లను మీ అనుచరులతో కబ్జా చేయించింది నిజం కాదా...?
- మీ హయాంలోనే ఐడిఎల్ భూములు అన్యక్రాంతం
- హానర్ హోమ్స్ లో మీకు ఇల్లు ఎలా వచ్చింది..?
- కూకట్ పల్లిలో చెప్పుకోదగ్గ ఒక్కప్రాజెక్టు లేదు
- మూసాపేట జంక్షన్ లో రూ.170 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణం
- శరవేగంగా 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు




**కూకట్ పల్లి,ఏప్రిల్ 28, (జనం వార్త) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పది సంవత్సరాల లో కూకట్ పల్లి అభివృద్ధి కోసం చేసింది శూన్యమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ విమర్శించారు.కూకట్ పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లిలో 90 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేశానని గొప్పలు చెప్పుకునే కృష్ణారావు నీవు చేసిన చెప్పుకోదగ్గ ఒక్క ప్రాజెక్టు కూకట్ పల్లిలో చూపించగలవా...? అని బండి రమేష్ ఎద్దేవా చేశారు. ఇటీవల ప్రజా పాలన ప్రగతి నివేదికలో బాగంగా రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించడం పట్ల ఎమ్మెల్యే కృష్ణారావు అతిగా స్పందిస్తూ చిరు వ్యాపారులపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. ఐడియల్ చెరువు సమీపంలో 40 మంది చిరు వ్యాపారాలను మీ హాయంలో ఎందుకు తొలగించావని ప్రశ్నించారు..?కూకట్ పల్లిలోని చిరు వ్యాపారులపై కపట ప్రేమ చూపిస్తున్న నువ్వు మీ హాయాంలో చిరు వ్యాపారాలు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మీ హాయాంలో వారికి పది ఎకరాలు ఇప్పించి మార్గం చూపించకపోయినా నువ్వు మాట్లాడే అర్హత లేదని అన్నారు. కూకట్ పల్లిలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో 11 నుంచి 120 మందికి పదవులు ఇప్పించామని, టెంపుల్ కమిటీలు వేసుకొని కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోందన్నారు. కూకట్ పల్లి అభివృద్ధికి అన్ని రకాల సహకరిస్తూ కూకట్ పల్లి డిగ్రీ కాలేజీకి సుమారు రెండున్నర కోట్ల కలెక్టర్ నిధులను ఇతర నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇంటర్ నుండి పిజి కాలేజ్ వరకు అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. అలాగే మీ హయాంలో శిలాఫలకం వేసిన 100 పడకల ఆసుపత్రి పని జరుగుతుందని, త్వరలోనే అది పూర్తి చేస్తామని తెలిపారు. క్రీడల కోసం పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, మీలాగా కల్లబొల్లి కబుర్లు చెప్పి మేము చిల్లర రాజకీయాలు చేయడం లేదన్నారు. మీ హయాంలో ఒక్క గుడికి ఒక్కొక్క నాయకుడు ఓనర్, ఓ మాజీ కార్పొరేటర్ మూడు గుడులకు ఇంచార్జ్, కూరగాయల మార్కెట్ కోసం ఏర్పాటుచేసిన భవనాలను మీ అనుచరులతో కబ్జా చేయించింది నిజం కాదా...? మీ హయాంలో ఐడిఎల్ భూములు అన్యాక్రాంతమైనది నిజం కాదా...? హానర్ హోమ్స్ లో మీకు ఇల్లు ఎలా వచ్చాయని ఆయన ఎమ్మెల్యే కృష్ణారావు ను ప్రశ్నించారు. పొద్దున లేస్తే ముఖ్యమంత్రిని విమర్శించే నీవు ఆయనను విమర్శించే స్థాయి లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా అభివృద్ధి చేసిన నల్లచెరువు పై రెండున్నలకల ధోరణి కరెక్ట్ కాదని విమర్శించారు. స్టేజ్ పైన ఒక మాట స్టేజి దిగాక మరో మాట మాట్లాడటం నీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు . మూసాపేట జంక్షన్ లో రూ.170 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మిస్తున్నామని, అలాగే జేఎన్టీయూ స్కైవాక్ పనులు కూడా ప్రారంభమవుతున్నాయని తెలిపారు.తమ ప్రభుత్వ హాయాంలో కూకట్ పల్లి అభివృద్ధి దూసుకుపోతుందని ఆయన తెలిపారు. ఎంతసేపటికి అధికారులను భయపెట్టడం, బెదిరించి వారితో పని చేయించుకోవడం సరైన పద్ధతి కాదు ఆయన హితువు పలికారు. కూకట్ పల్లి ని 90 శాతం అభివృద్ధి చేస్తే ఎక్కడా ఏమీ కనిపించట్లేదని ఆయన ఎద్దేవా చేశారు. బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణం లో సైతం మీ ప్రమేయం ఏమీ లేదని అప్పటి ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ, సర్వే సత్యనారాయణ కృషి వల్ల వచ్చిందని ఆయన అన్నారు. కెపిహెచ్ బి ఫ్లైఓవర్ కట్టినప్పుడు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో గుర్తు చేసుకోవాలని ఆయన కృష్ణారావుకు సూచించారు. ఎంతసేపు ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల మీద పడి ఏడవటం తప్పితే నువ్వు చేసేది ఏమీ లేదని అన్నారు. గత హయాంలో కెపిహెచ్ బి లో చాపల మార్కెట్ ఏర్పాటు చేస్తే ఆ దుకాణాలు ముదిరాజు సోదరులకు కాకుండా మీ అనుచరులకు ఇప్పించి అద్దెలు వసూలు చేసేది నిజం కాదా...? అని ఆయన ప్రశ్నించారు. రైతు బజార్లో దుకాణాలు ఎవరి పేరు మీద ఉన్నాయో బయటకు తీస్తామన్నారు. కూకట్ పల్లిలో అక్రమ నిర్మాణాలకి ఆధ్యుడివి నీవు కాదా...? ఇప్పుడు నీ ఆత్మ కడుతున్న కెపిహెచ్ బి భువనవిజయం బిల్డింగ్ ని కూల్చేదామా.. అంటూ ఆయన ఎమ్మెల్యే కృష్ణారావు కు సవాల్ విసిరారు. చిరు వ్యాపారులపై కపట ప్రేమ చూపిస్తున్న నువ్వు గతంలో వారికి చేసింది శూన్యమని, కేవలం నీ అనుచరుల మనుగడ కోసమే నువ్వు మాట్లాడుతున్నావని కృష్ణారావును విమర్శించారు. మా కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మూడు కార్పొరేషన్లతో ప్రజలకు చేరువై వారికి సేవ చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని తెలిపారు. గోపాల్ నగర్ లో కనీసం పార్కు లేదని, నువ్వు 10 సంవత్సరాల్లో పార్క్ ఎందుకు ఇప్పించలేకపోయావని ప్రశ్నించారు. తమ హయాంలో హైడ్రా ద్వారా 3300 గజాల స్థలంలో పార్క్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు, మీ ఇంటికి కూతవీడు దూరంలో ఉన్న గ్రేటర్ కమ్యూనిటీ పక్కన నాలాతో ప్రజలు ఇబ్బంది పడుతున్న ఈ పది సంవత్సరాల్లో ఎందుకు సమస్యలు పరిష్కారం చేయలేకపోయావని బండి రమేష్ ఎమ్మెల్యే కృష్ణారావును ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, వేణు, బాలాజీ, శేరి సతీష్ రెడ్డి, దినేష్ కుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చదువు.. ఉద్యోగమే లక్ష్యం కావాలి

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూరు, ఏప్రిల్ 28:** బాలికలు తమ జీవితంలో చదువు, ఉద్యోగాలనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. బాల్య వివాహాలు వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పిల్లల సంరక్షణ, భద్రత అంశంపై నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యుక్తవయసు బాలికల కోసం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. యుక్తవయస్సు రాకముందే గర్భం దాల్చడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు తలెత్తి తల్లి, శిశువుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశముందని చెప్పారు. చిన్న వయసులో వివాహాల వల్ల మాతృ-శిశు మరణాల రేటు పెరిగే ప్రమాదం ఉందన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో కొంతమంది బాలికలు ప్రేమ పేరుతో మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య, మంచి ఉద్యోగాల కోసం కృషి చేయాలని సూచించారు. బాల్య వివాహాల నిరోధానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీఆర్‌డీఓ రవి, అడిషనల్ డీఎంహెచ్వో సుధా, పోలీస్ ఇన్స్పెక్టర్లు పుల్లయ్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగం పెంచాలి

### అధికారులకు మంత్రి పొన్నం హెచ్చరిక

**కరీంనగర్, ఏప్రిల్ 28:** కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. మంగళవారం సైదాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరిధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తదితర అంశాలపై జిల్లా, మండల అధికారులతో సమగ్రంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రైతులకు మద్దతు ధర అందించడంతో పాటు, కొనుగోలు జరిగిన వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి, పూర్తయిన ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పైపులైన్ మరమ్మత్తులు, లీకేజీల నివారణ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలని చెప్పారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, మహిళ సంక్షేమం, విద్యుత్తు, వ్యవసాయం తదితర అంశాలపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని, కరీంనగర్ జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, డీఆర్‌డీఓ శ్రీధర్, డీఎస్‌ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, డీపీఓ జగదీశ్వర్, హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





